

అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
08 పేజీలు | ఆదివారం 12 నవంబర్ 2023 | www.navatelangana.com

ప్రగతిశీల శక్తులకు, ప్రజాస్వామ్య వాదులకు

స్ఫూర్తిదాయకం ఎస్ఎఫ్ఐ గెలుపు

- హెచ్‌సీయూలో గెలుపు పట్ల ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంబరాలు

2లో...



నియమావళి అమలుకు పకడ్బందీ చర్యలు

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు
- నోడల్ అధికారులతో సమావేశమైన ఎన్నికల సాధారణ పరిశీలకులు



2లో...

ఆ గట్టునుంటావా.. ఈ గట్టుకొస్తావా..?

- చేరికల పట్ల అభ్యర్థుల ఫోకస్
- అన్ని పార్టీల్లో చేరికల జోరు
- అదే వ్యక్తులకు మారుతున్న కండువాలు..



నవతెలంగాణ-లింగంపేట్

నామినేషన్‌ల ఘట్టం పూర్తవడంతో ప్రధాన పార్టీలు ప్రచారంతో పాటు చేరికలపై దృష్టిసారించాయి. ఎన్నికల వేళ తమకే మద్దతు ఎక్కువగా ఉన్నారనే ప్రచారం చేసేం దుకు చేరికలపై ప్రధాన పార్టీల అభ్యర్థులు ఫోకస్ పెడుతున్నారు. ప్రచారాలకు వెళ్తున్న క్రమంలో ఎక్కడికక్కడ కండువాలు కప్పుతూ తమతమ పార్టీలల్లోకి చేర్చుకుంటున్నారు. దీంతో పాటు గ్రామాల్లో ప్రజాప్రతినిధులను సైతం చేర్చుకునేలా ప్రణాళికలు రచిస్తున్నారు.

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ప్రధాన పార్టీలు అధికార పార్టీతో పాటు కాంగ్రెస్ బిజెపి పార్టీలు సైతం తన అనుచర బలగాన్ని పెంచుకోవడానికి చేరికలపై దృష్టి పెట్టాయి. ఇప్పటికే నియోజకవర్గంలో ఆయా మండలాల్లో అసంతృప్తి చెందిన నాయకులను దగ్గరికి చేర్చుకోడానికి మంతనాలు జరుగుతున్నాయి. అదేవిధంగా శుక్రవారం నాటికి నామినేషన్లు పూర్తి కావడంతో ప్రధాన పార్టీలో ప్రచారంలో దూసుకుపోతున్నాయి. అధికారం బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే జాజాల సురేందర్ తమదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించి పార్టీ బీఫాంలో అందజేయడంతో అధికార పార్టీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఇప్పటికే నియోజకవర్గం లోని ప్రతి మండలంలో మండల స్థాయి నాయకులతో ఎప్పటికప్పుడు పార్టీ స్థితిగతులను పరిశీలించి ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఇంటింటా ప్రచారం నిర్వహించాలని మండల స్థాయి నాయకులను ఆదేశించారు. దీంతో గత నెల రోజులుగా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో గ్రామ గ్రామాన ఇంటింటికి మండల స్థాయి నాయకులు

▸ మిగతా 2లో...



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఎన్నికల బృందాలు ఇంకా వేగవంతంగా పనిచేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి బృందాలతో పాటు, సి -విజిల్ బృందాలు ఇంకా వేగవంతంగా పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ అన్నారు. నామినేషన్ల ఘట్టం పూర్తయినందున ఫిర్యాదులు పెరిగే అవకాశముందని, దీనిని దృష్టిలో ఉంచుకుని బృందాలన్నీ చురుకుగా ఉండటమే కాకుండా ,వారి పనితీరును సమీక్షించుకొని సమన్వయంతో ఇంకా చురుకుగా విధులలో నిమగ్నమవ్వాలని సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ ను సందర్శించి ఎన్నికల నియమావళి అమలు తదితర అంశాలపై సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తూ మీరు ఎక్కడ ఉన్నారు? ఏం పనిచేస్తున్నారో జిపిఎస్ ట్రాక్ సిస్టం ద్వారా పరిశీలిస్తున్నట్టు తెలిపారు. సీజర్ టీం ఇంకా క్విక్ గా రెస్పాండ్ కావాలని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన, అక్రమంగా తరలించే డబ్బు, మద్యం వంటి వాటిని అరికట్టేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, విఎస్‌టి బృందాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి ఎన్నికలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులను స్వీకరించేందుకు సి -విజిల్ యాప్ తో పాటు

▸ మిగతా 2లో...

బీసీల సీట్లను అమ్ముకొని అగ్రవర్ణాలకు కట్టబెట్టిన కాంగ్రెస్

- అందుకే ఆయన రేటెంతరెడ్డిగా మారారు.. బీసీ డిక్లరేషన్ హాస్యాస్పదం
- కేసీఆర్‌పై పోటీ చేస్తున్న రేవంత్,ఈటలకు వాతలే : ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ-కంఠేశ్వర్

బీసీల సీట్లను కోట్లకు అమ్ముకొని అగ్రవర్ణాలకు కాంగ్రెస్ పార్టీ టికెట్లను కట్టబెట్టిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. సీట్లు అమ్ముకొని రేవంత్ రెడ్డి పేరును రేటెంత రెడ్డిగా మార్చు కున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అహంకా రానికి అడ్డూ అదుపు లేకుండా పోతుందని, రైతులను పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అవమానించారని చెప్పారు. కామారెడ్డిలో ఖాళీ కుర్చీలను ఉద్దేశించి రేవంత్ రెడ్డి ప్రసంగించారని చెప్పారు. కాంగ్రెస్ పాలనపై కర్నాటక ప్రజలు దుమ్మెత్తిపోస్తుంటే

▸ మిగతా 2లో...



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత



మద్యం పట్టివేత

ఎనీ టైం మద్యం

- ఎక్సైజ్ పెంచిపోషించిన బెల్టుషాపుల్లో విరివిగా మద్యం
- ఎన్నికల వేళ.. మరింత జోరు

8లో...

నగరంలో దీపావళి శోభ



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగరంలో దీపావళి సందడి నెలకొంది. దీపావళి పండుగ సందర్భంగా నగరంలో పూలు, పండ్లు, దీపాలు, పేలాలు, చక్కర బిల్లలు పూజ సామగ్రి క్రమవిక్రయాలతో మార్కెట్ ప్రాంతాలు కిక్కిరిసిపోతున్నాయి. బంతిపూలు కిలో 60 రూపాయలకు కిలో చొప్పున, దీపాలు డజన్ కు 60 నుంచి 80 రూపాయల చొప్పున అమ్ముతున్నారు.

పెర్కిట్‌లో వాగ్వివాదం

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ జాతీయ రహదారిపై శనివారం మధ్యాహ్నం ఫైర్ అధికారులకు, టపాకాయల దుకాణదారులకు తీవ్ర వాగ్వివాదం నెలకొంది. నిబంధనల ప్రకారం టపాకాయలు రోడ్లపై పెట్టుకుని దుకాణదారులు విక్రయించరాదని ఫైర్ అధికారి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డుపై ఏర్పాటు చేసిన పలు దుకాణాలను తొలగించారు. దీంతో ప్రతి సంవత్సరం చిరు వ్యాపారం చేసుకునేందుకు పెట్టుకుంటున్నట్టు దుకాణదారులు తెలిపారు. అకస్మాత్తుగా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటే ఎవరు బాధ్యత వహిస్తారని, పట్టణంలోని సిద్దుల గుట్ట సమీపంలో నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసిన టపాకాయల దుకాణాల వద్ద స్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ఎన్నికల బృందాలు ఇంకా వేగవంతంగా పనిచేయాలి

-మొదటిపేజీ తరువాయి

1950 కాల్ సెంటర్ ను, వాట్సాప్, ఈ మెయిల్ ను ఏర్పాటు చేశామన్నారు. సి-విజిల్, కంట్రోల్ రూమ్ లో విధులు నిర్వహించే ఉద్యోగులందరూ వారికి కేటాయించిన విధులను తు.చ తప్పకుండా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లో విధులకు గైర్హాజరు కావద్దని ఆదేశించారు. ఎక్కడైనా ఫిర్యాదులు వచ్చినప్పుడు వెంటనే హాజరుకావడమే కాకుండా సాంకేతికపరంగా పరిష్కరించాలని సూచించారు. ఇకపై ప్రతి బృందం ప్రతిరోజు ఎన్ని వాహనాలు తనిఖీ చేస్తున్నది. ? ఎన్ని సీజ్ చేస్తున్నది ? అలాగే ఎంత మద్యం, డబ్బు సీజ్ చేస్తున్న అంశాలన్నింటిని సమీక్షించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఫిర్యాదులపై కూలంకషంగా సమీక్షిస్తానని అన్నారు.

బీసీల సీట్లను అమ్ముకొని అగ్రవర్ణాలకు కట్టబెట్టిన కాంగ్రెస్

-మొదటిపేజీ తరువాయి

ఆ సీఎం ఇక్కడికొచ్చి ఏవేవో చెబుతున్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయ్యి రికార్డు సృష్టిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం నిజామాబాద్‌లో జరిగిన గోసంగి కుల ఆత్మీయ సమ్మేళనంలో కల్వకుంట్ల కవిత పాల్గొని కవిత ప్రసంగించారు.

గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు నాలుగు సీట్లు ఇచ్చిందని, ఈ సారి ఒక్క సీటు కూడా ఇవ్వలేదని తెలిపారు. బీసీల సీట్లను కోట్ల రూపాయలకు అమ్ముకొని మొత్తానికి మొత్తం కాంగ్రెస్ పార్టీ అగ్రవర్ణాలకు అప్పగించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క సీటు బీసీలకు ఇవ్వని జిల్లాకు వచ్చి బీసీ డిక్లరేషన్ చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. రైతు బంధును రైతులకు వేస్తున్న బిచ్చం అని రేవంత్ రెడ్డి అంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుల అహంకారానికి అడ్డూ అదుపు లేకుండా పోతుందని, అధికారంలో లేనప్పుడే ఇంత అహంకారాన్ని ప్రదర్శిస్తుంటే ఇక పొరపాటున అధికారంలోకి వస్తే ఆ పార్టీ నేతల పనులు ఎలా ఉంటాయో ఆలోచించాలని కోరారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుగా సీఎం కేసీఆర్ ను చూసి బీజేపీ నేత ఈటల రాజేందర్, కాంగ్రెస్ నుంచి రేవంత్ రెడ్డి రెండు చోట్ల పోటీకి దిగారని, వారికి వాతలు మిగులుతాయి కానీ ఫలితం మాత్రం రాదు అని వ్యాఖ్యానించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పాలన ఎలా ఉండే.. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలన ఎలా ఉందో పోల్చుకొని చూడాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ విఠల్ రావు పాల్గొన్నారు.

కాసుల బాల్‌రాజ్‌కు పరామర్శ



కాసుల బాల్‌రాజ్‌ను పరామర్శిస్తున్న నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

కాంగ్రెస్ పార్టీ టికెట్ నిరాకరించడంతో మనస్తాపంతో పురుగు మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసిన ఆ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి కాసుల బాల్‌రాజ్‌ను మున్నూరుకాపు నాయకులు పరామర్శించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను శనివారం పరామర్శించారు. మున్నూరు కాపు మద్నూర్ మండల అధ్యక్షులు బండివార్ విజయ్‌తో పాటు బిచ్కుంద మండల నాయకులు తదితరులున్నారు.

ప్రగతిశీల శక్తులకు, ప్రజాస్వామ్య వాదులకు
ఎస్ఎఫ్ఐ గెలుపు స్ఫూర్తిదాయకం

నవతెలంగాణ-కంఠేశ్వర్

దేశంలో నయా ఉదారవాద, కార్పోరేట్ ఫాసిస్టు శక్తులు అధికారంలో ఉంటే వారికి వ్యతిరేకంగా హెచ్.సి.యు.లో స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) గెలుపు ప్రగతిశీల శక్తులకు, ప్రజాస్వామ్య వాదులకు స్ఫూర్తి దాయకమని, ఈ గెలుపు అందించిన హెచ్.సి.యు. విద్యార్థులకు జిల్లా కమిటీ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోడ అనిల్ తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్. సి.యు) లో 2023-2024 గుర్తింపు ఎన్నికల్లో మతోన్మాద ఏబీవీపీ ని మట్టి కరిపించి ఘన విజయాన్ని సాధించిన ఎస్ఎఫ్ఐ, ఏఎస్ఏ, టీఎస్ఎఫ్ కూటమికి జిల్లా కమిటీ నాయకులు విప్లవ జేజేలు తెలియజేశారు. నగరంఓలని ఎస్ఎఫ్ఐ జిల్లా కేంద్రంలో శనివారం సంబురాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బోడ. అనిల్ మాట్లాడుతు కేంద్రంలో బీజెపి తీసుకుని వస్తున్న విద్యా వ్యతిరేఖ విధానాలపై పోరాడుతూ నూతన విద్యా విధానం రద్దుచేయాలని, సెంట్రల్ యూనివర్సిటీ టీలకు నిధులు తగ్గింపు, ఫెలోషిప్ విడుదల చేయకపోవడం, అనుబంధ ఆరెస్సెస్ భావాజాలం విద్యారంగంలో సిలబస్, పాఠాలు తొలగింపు అంశాలపై విద్యార్థులు పోరాడుతున్నారని అని అన్నారు. యూనివర్సిటీ ఎన్నిక ల్లో ఎబివిపి, ఎన్ఎస్‌యూఐ అనేక ఆటంకాలు సృష్టించినా యూనివర్శిటీలో నిరంతరం విద్యార్థుల పక్షాన పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ తోనే ఉన్నారని తెలిపారు. మరోసారి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మతోన్మాదులకు స్థానం లేదని చాటిచెప్పారని, ఈ విజయం స్ఫూర్తితో కేంద్రం అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో నగర అధ్యక్ష, కార్యదర్శులు విశాల్, వి.మహేష్, జీఎస్సీపీ రాష్ట్ర కమిటీ సభ్యులు డి.దీపిక, నగర ఉపాధ్యక్షులు గణేష్, సురేష్ పాల్గొన్నారు.

నియమావళి అమలుకు పకడ్బందీ చర్యలు

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు
- నోడల్ అధికారులతో సమావేశమైన ఎన్నికల సాధారణ పరిశీలకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న కలెక్టర్

ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా పకడ్బందీ చర్యలు చేపట్టామని, నోడల్ అధికారుల పర్యవేక్షణలో సంబంధిత కమిటీల ద్వారా నిరంతర పరిశీలన జరిపిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లాకు కేటాయించబడిన ఎన్నికల సాధారణ పరిశీలకులు గౌతమ్ సింగ్, సుబ్రా చక్రవర్తి, లలిత్ నారాయణ సింగ్ సందు, పోలీస్ శాఖకు సంబంధించిన అబ్జర్వర్ రుతురాజ్ లు శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో నోడల్ అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు చేపట్టిన చర్యల గురించి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అబ్జర్వర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బాల్కొండ నియోజకవర్గం పరిధిలోని నాలుగు పోలింగ్ కేంద్రాలు రాజన్నసిరిసిల్ల జిల్లాలోకి వస్తాయని, నిజామాబాద్ రూరల్ సెగ్మెంట్ పరిధిలోని గుడిలింగాపూర్ గ్రామంలో ఓటర్ల సౌకర్యార్థం ఈసారి కొత్తగా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 36 మండలాలు ఉన్నాయని, 1549 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలక్షన్ కోడ్ తు.చ తప్పకుండా అమలయ్యేలా అన్ని చర్యలు తీసుకున్నామని, సంబంధిత కమిటీలను నియమించి పకడ్బందీ పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. అభ్యర్థులు, ఆయా పార్టీల ఎన్నికల వ్యయాన్ని లెక్కించేందుకు ఏర్పాటు చేసిన కమిటీలు ఇప్పటికే క్షేత్రస్థాయి నుండి అన్ని విధాలుగా పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు.

ప్రజల జీవితాల్లో దీపాలు వెలగాలి

- దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు ప్రముఖులు

నవతెలంగాణ-కామారెడ్డి

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను నిర్వహించుకుంటామని ప్రజల జీవితాల్లో దీపావళి పండగ కోటికాంతులు నింపాలని, కుటుంబ సభ్యులంతా ఆనందోత్సవాల మధ్య పర్వదినాన్ని జరుపుకోవాలని పలువురు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డితో పాటు, కామారెడ్డి కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

బాణసంచా విషయంలో పిల్లల పట్ల పెద్దలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు తమ తమ రంగాలలో మరింత ఉత్సాహంతో విజయాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఆ గట్టునుంటావా ఈ గట్టుకొస్తావా..?

-మొదటిపేజీ తరువాయి

ప్రజాప్రతినిధులు ఓటర్ల వద్దకు వెళ్లి కరపత్రాలను అందజేస్తున్నారు అదేవిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయడంతో కరపత్రాలను ఓటర్లకు అందజేస్తున్నారు. ఇతర పార్టీల నుండి నాయకులను అధికార పార్టీలోకి రాబట్టడానికి ముమ్మర ప్రయత్నం చేస్తూ పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పుతున్నారు. గత రెండు రోజుల క్రితం లింగంపేట్ మండల సమీపంలోని ఏర్పాటుచేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎదురుగట్ల సంపత్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ కమ్మరి వెంకటేశం, సుగుణ మూన్య నాయక్ మాజీ ఎంపీపీ వడ్ల భీమయ్య తో పాటు పలువురు సర్పంచులను ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పిన జాజాల..



కాంగ్రెస్‌లో చేరిన జడ్పీటీసీ దంపతులు

మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఈసారి ఎల్లారెడ్డి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేసేందుకు కసరత్తు మొదలు పెట్టింది. ఎట్టి పరిస్థితిలోనైనా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిసిసి ఆదేశించడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్ తమదైన శైలీలో ఒక వైపు సోషల్ మీడియా మరోవైపు ప్రచారం ఇంకోవైపు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అదేవిధంగా సామాజిక సేవ కార్యక్రమాలు గతంలో చేసినటువంటి సేవా కార్యక్రమాలను వివరిస్తూ క్షేత్రస్థాయిలో నేరుగా ఓటర్ల వద్దకు వెళ్తున్నారు. ఒకసారి అవకాశం ఇవ్వాలా ఓటు వేసి గెలిపించాలని వేడుకుంటున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకు వేరే వైపునకు వెళ్లకుండా దృష్టిసారిస్తున్నారు.

ఓటర్లను తమ వైపు మల్లుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలో చేరికలపై ఫోకస్ పెడుతున్నారు. ఇటీవల నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో అధికార పార్టీకి చెందిన లింగంపేట్ జెడ్పీటీసీ సభ్యురాలు ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డితో పలువురు సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కాండువులు కప్పి ఆహ్వానించారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో గ్రామాల్లో అసంతృప్తో ఉన్న నేతల పార్టీలో చేర్చుకోవడానికి కసరత్తు మొదలుపెట్టారు. నాగిరెడ్డిపేట మండలం లోని పలువురు సర్పంచ్‌లు గత రెండు రోజుల క్రితం అధికార పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాడ్వాయి, గాంధారి, సదాశివనగర్, రామారెడ్డి, మండలాల్లో కాంగ్రెస్ పార్టీ పట్టు సాధించేందుకు కసరత్తు మొదలు పెట్టింది. ఇప్పటికే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రచారం పోటాపోటీగా చేయడంతో ఇంటింటా ప్రచారం చేయడంతో అధికార బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ పోటాపోటీగా ప్రచారం చేస్తున్నాయి రెండు పార్టీలు చేరికలపై దృష్టి సాధిస్తున్నాయి.

అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించిన వడ్డేపల్లి సుభాష్ రెడ్డి బిజెపి పార్టీ పార్టీ బి ఫాం తెచ్చుకోవడంతో ఈ పరిస్థితిలో నా అధికార బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీ తగిన గుణపాఠం చెప్పేందుకు గత పరిచయాలు నేపథ్యంలో ఓటర్లకు పిలుపునిస్తున్నారు. వైఎస్ఆర్‌టీపీ ఎన్నికల బరిలో నుంచి తప్పుకోవడంతో జమునా రాథోడ్ బీఎస్పీ నుంచి బీ ఫాం తెచ్చుకొని నామినేషన్ వేశారు. గతంలో ప్రజారాజ్యం పార్టీలో ఎమ్మెల్యేగా పోటీ చేసి 25 వేల ఓట్లు సాధించారు. గతంలో ఉన్న పరిచయాలతో ఆమె ప్రచారంలో నిమగ్నమయ్యారు.

మీకే మా మద్దతు

- షబ్బీర్ అలీకి మద్దతు తెలిపిన మైనార్టీ న్యాయవాదులు, విద్యార్థి సంఘం నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ షబ్బీర్ అలీకి మైనారిటీ న్యాయవాదులు పూర్తిగా మద్దతు తెలుపుతున్నట్లు తెలియజేశారు. శనివారం నిజామాబాద్ నగరంలోని నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి షబ్బీర్ అలీ క్యాంపు కార్యాలయంలో షబ్బీర్ అలీని కలిసి న్యాయవాదులు పూర్తి మద్దతును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి తెలియజేస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అర్బన్ అభ్యర్థి షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్న న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీకి ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, టీవీయూవీ, టీజీవీపీ, టీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు, తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం నాయకులు అర్బన్ అభ్యర్థికి పూర్తిగా మద్దతు తెలుపుతున్నట్లు తెలియజేశారు. శనివారం నగరంలోని మారుతినగర్‌లో గల షబ్బీర్ అలీ క్యాంపు కార్యాలయంలో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ షబ్బీర్ అలీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. మరో నెల రోజుల్లో తెలంగాణకు నియంత పాలన నుంచి స్వాతంత్రం రాబోతుందని అన్నారు. నిరుద్యోగులు ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ లక్షల రూపాయలు వెచ్చించి కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకొని పరీక్షలు రాస్తే లీకేజీ పేరుతో రద్దు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ లేదని, స్కాలర్‌షిప్‌లు లేవని అన్నారు. నాణ్యతలేని మధ్యాహ్న భోజనంతో పిల్లల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని చెప్పారు. డబ్బుల ద్వారా గెలవచ్చు అనుకున్న నాయకులను ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్పి గుణపాఠం నేర్పాలని కోరారు. తనకు మద్దతు తెలిపిన విద్యార్థి సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు. ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కేశ వేణు, కార్పొరేటర్ గడుగు రోహిత్, రాంభూపాల్, పంచరెడ్డి చరణ్, తాళ్ల విపుల్‌గౌడ్, వరుణ్ కిర్లోస్కర్, దత్తాద్రి, సోహిల్, మహేష్ జగన్, తదితరులు పాల్గొన్నారు.



షబ్బీర్ అలీకి మద్దతు తెలిపిన మైనార్టీ న్యాయవాదులు

బీఆర్ఎస్‌లోకి చేరికలు

- పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి



మంత్రి సమక్షంలో పలువురు చేరిక

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. శనివారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో భీంగల్, వేల్పూర్ మండలాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తూ శనివారం వేల్పూర్, కమ్మర్‌పల్లి మండలాల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వేల్పూర్ మండలం పచ్చల నడుకుడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నరేందర్ గౌడ్, హనుమగౌడ్, అంజగౌడ్, జగదీష్‌గౌడ్, నవీన్‌గౌడ్, నిజాం జగదీశ్వర్‌గౌడ్, హనుమగౌడ్, నాగగౌడ్ మరో 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వేల్పూర్ మండలం పాడి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కమ్మర్‌పల్లి మండలం చౌట్ పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుమన్ నేత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి, మండలాధ్యక్షులు నర్సారెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లింల ఇంటింటా ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న ముస్లింలు

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ మైనారిటీ మండల నాయకులు శనివారం ప్రచారం చేపట్టారు. ఇంటిటికి వెళ్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ముప్కాల్ మండలంలో చేపట్టిన అభివృద్ధిని కరపత్రాల రూపంలో పంచుతూ వివరించారు. కార్యక్రమంలో జడ్పీ కో-ఆప్షన్ మోయిస్, మండల కో-ఆప్షన్ మునీరొద్దీన్, జిల్లా నాయకులు హైమద్, చోటు, రఫీ, మోహినోద్దీన్, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

పాఠశాలలు ప్రయోగశాలలు

- తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు ప్రేమ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

భవిష్యత్ తరాలకు విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దడంలో పాఠశాలలు ప్రయోగశాలలుగా పనిచేస్తాయని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు ప్రేమ్ అన్నారు. నగరంలోని వినాయక్‌నగర్ తెలంగాణ రచయితల వేదిక సంఘం కార్యాలయంలో 'జాతీయ విద్యా దినోత్సవం' సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు భావి పౌరులుగా తీర్చిదిద్దడంలో పాఠశాలలు, ఉపాధ్యాయులు ప్రయోగశాలలుగా పనిచేస్తున్నాయని అన్నారు. ప్రాథమిక విద్యను పొందడం ప్రతి పౌరుని హక్కు అని అన్నారు. మౌలానా అబ్దుల్ కలాం అజాద్ వయోజన విద్యకు నిరంతరం కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్య, సంస్కృతిని కాపాడడానికి సంగీత అకాడమీలు స్థాపించామని అన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు అనిత, శోభ, ప్రసన్న కుమారి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రచయితల వేదిక నాయకులు

వీరన్నగుట్టలో బీఆర్ఎస్ ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్నగుట్ట గ్రామంలో సర్పంచ్ బైండ్ల రాజు, ఇబ్రహీం ఆధ్వర్యంలో గడపగడపకూ ప్రచారానికి శ్రీకారం చుట్టారు. శనివారం గ్రామంలోని అన్ని వార్డులలో పదిమంది గ్రూప్ చొప్పున గడపగడపకు వెళ్లి ప్రచారాన్ని ఉధృతం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇమ్రాన్, గంగాధర్, ఉద్యమకారుడు స్వామి, రాజాగౌడ్, అక్షయ్, శాల రాజయ్య, మాణిక్యం, అప్సర్, దేవయ్య, సలీం, తదితరులు పాల్గొన్నారు. అలాగే అంబేద్కర్‌నగర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వసంత్ కంప్లే, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

41, 42వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న మహేష్

నవతెలంగాణ-కంఠేశ్వర్

బి.ఆర్.ఎస్ ఎన్.ఆర్.ఐ గ్లోబల్ కోఆర్డినేటర్ మహేష్ బిగాల నగరంలోని 41, 42 డివిజన్‌లలోని చంద్రశేఖర్ కాలనీ, కంఠేశ్వర్‌లో ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బి.ఆర్.ఎస్ పార్టీని గెలిపించి అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, మాజీ మేయర్ ఆకుల సుజాత, మాజీ కార్పొరేటర్ చాంగుబాయి, కెప్టెన్ శ్రీను, రాజేంద్ర ప్రసాద్, విజయలక్ష్మి, షేక్ అహ్మద్, పూర్ణ, జ్ఞానేశ్వర్, జింక అశోక్, మహబూబ్, ఎర్రం గంగాధర్, అంతరెడ్డి దేవి, కొండపాక రాజేష్, గోపరి లక్ష్మణ్, హరి బాబు, చింతకాయల రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పివిఆర్ భవనంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలోకి ఖుదావంద్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ మంగళరాపు చిరంజీవి, బీజేపీ నాయకులు రాపెల్లి సతీష్, వార్డ్ మెంబర్లు 2వ వార్డ్ మెంబర్ డాక్టర్ కాలూరి రవికాంత్, 3వ వార్డ్ మెంబర్ గోక పుష్ప, 4వ వార్డ్ మెంబర్ గుండరెడ్డి భోజమ్మ, 6వ వార్డ్ మెంబర్ హమ్మద్ బి, 12వ వార్డ్ గుండు నర్సుబాయి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొద్దుటూరి వినయ్‌కుమార్‌రెడ్డి శనివారం కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, ఖుదావంద్‌పూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నంగి గంగాధర్, నందిపేట్ మండల ఉపాధ్యక్షులు మంగళరాపు తుక్కన్న, సీనియర్ నాయకులు కొల్కొండ హనుమండ్లు, తోట మహేష్, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండు హరీష్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు

మాల యుద్ధభేరి సభకు వెళ్లిన మాల మహానాడు నాయకులు

నవతెలంగాణ-బోధన్

హైదరాబాద్ నగరంలోని ఇందిరాపార్క్‌లో నిర్వహిస్తున్న మాలల యుద్ధభేరి సభకు శనివారం బోధన్ డివిజన్ మాల మహానాడు నాయకులు వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల యుద్ధభేరి సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ వెళ్లిన వారిలో మాల మహానాడు బోధన్ డివిజన్ నాయకులు సూర్యకాంత్, శ్రావణ్, దేవేందర్, సాలెన్ సంజీవ్, రాహుల్, భీమ్‌రావు, నీరడి రవి, దేవేందర్, విఠల్, సాయిలు తదితరులున్నారు.



సభకు తరలిన మాల మహానాడు నాయకులు

కాంగ్రెస్ పార్టీలో చేరిన యువత

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రానికి చెందిన వార్డ్ మెంబర్ సగ్గు వెంకటి, ఆసాని వేణు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొద్దుటూరు సుదర్శన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై ఈ పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొబిన్‌ఖాన్, ధనుంజయ్, జి.సాయిరెడ్డి, నాగభూషణంరెడ్డి, లచ్చేవార్ నితీన్, బి.రవి, గంగారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

c
m
y
k

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ బీమా కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. శనివారం వేల్పూర్ మండలంలోని కొత్తపల్లి, వాడి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఆయన ప్రజలను దేశించి మాట్లాడారు. అధికారంలోకి రాగానే గృహ విద్యుత్ అవసరాలకు ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల విద్యుత్ అందిస్తామని తెలిపారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డి అవినీతి ధన దాహంతో ప్రజలను పట్టిపీ డిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ గెలుపుతో బాల్కొండ నియోజకవర్గంలో బానిస సంకెళ్ల నుండి విముక్తి లభిస్తుం దని, మంత్రికి బాల్కొండ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో ప్రతినెల రూ.2500 జమ చేస్తామని తెలిపారు. రైతుకు పెట్టుబడి సాయం రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ.15వేలు అందిస్తామని, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు అందిస్తామన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు పింఛను రూ.4వేలు, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలం, ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల సాయం అందిస్తామన్నారు. ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీని నమ్మి మోసపోయామని, వందల కోట్ల రూపాయల అవినీతిని మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఈ ప్రభుత్వం చేసిందన్నారు. ఈ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని, బాల్కొండ ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ముత్యాల సునీల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

తమ పార్టీ ముఖ్యమంత్రితో మానాల గ్రామానికి మాటిచ్చి తప్పిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి, బీఆరెస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. మానాలను, మానాల గిరిజన తండాలను అభివృద్ధి పథంలో నిలిపిన ఘతన కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. శనివారం ఆయన బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని మానాల గ్రామంలో, గిరిజన తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మానాలలో, అన్ని గిరిజన తండాల్లో మంత్రికి ఘన స్వాగతం లభించింది. గిరిజన మహిళలు, యువకులు మంత్రికి దారి పొడవున పూలు జల్లుతూ లంబాడా నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మానాల గ్రామంలో, బడి తండాలో, దేగావత్ తండాలో మంత్రి ప్రసంగించారు. మానాల పరిధిలో పదహారు గిరిజన తండాలుంటే అందులో 8 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చామని అన్నారు. దీంతో ఈ తండాల్లో మా తండాల్లో మా పాలన అనే గిరిజనుల కల తీరిందన్నారు. 8 పంచాయతీలు ఏర్పడటంతో 8 మంది సర్పంచులుగా, 8 మంది ఉప సర్పంచులుగా, 40 మంది వార్డు సభ్యులుగా ఎన్నికయ్యే అవకాశం గిరిజనులకు లభించిందన్నారు. వారికి కావాల్సిన అభివృద్ధి పనులను అడిగి తీసుకునే హక్కు వచ్చిందన్నారు. మానాల గిరిజనుల పోడు భూముల కల నెరవేర్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. రాష్ట్రంలో 2200 ఎకరాల పోడు పట్టాలు వచ్చిన ... అని చెప్పారు. వి... అందేలా కృషి ... రోడ్లు వేయాలని ... వస్తుంటే కాంగ్రె... వేయించుకున్నా... కేసీఆర్ సహకా... పనులు పూర్తి చే... గిరిజన బాలికల ... ముఖ్యమంత్రి ని... మానాల అభివృ... నమ్మితే కుక్క తో... ఎన్నికల ప్రచా... పంచాయతీ ప్ర... గిరిజనులు పాల్...


ప్రచారంలో మాట్లాడుతు...

క్షత్రియ పాఠశాలలో విద్యార్థుల అరణ్య


అరణ్య కార్యక్రమంలో విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని చేపూర్ క్షత్రియ స్కూల్ నందు పూర్వప్రాథమిక విద్యార్థుల క్షత్రియ అరణ్య అనే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని క్షత్రియ విద్యా సంస్థల కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో క్షత్రియ విద్యాసంస్థల వైస్ చైర్మన్ అల్జాపూర్ లక్ష్మీనారాయణ, కోశాధికారి అల్జాపూర్ గంగాధర్, ప్రిన్స్‌పాల్ లక్ష్మీనరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఒకరిపై కేసు నమోదు

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

వేల్పూర్ ఎక్స్ రోడ్డు వద్ద నేషనల్ హైవే 63 జాతీయ రహదారిపై ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా ధర్నా చేసి పబ్లిక్ ట్రాఫిక్‌కి అంతరాయం కలిగించి ఇబ్బంది కలుగచేసిన నిజామాబాద్‌కు చెందిన నవతే ప్రతాప్, కొంతమంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.వినయ్ శనివారం తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఎవరు కూడా పర్మిషన్ లేకుండా ర్యాలీలు, ధర్నాలు చేయడం, సభలు నిర్వహించడం, పొలిటికల్ సర్వేలు చేయడం లేదా రెచ్చగొట్టే విధంగా పోస్టులు సోషల్ మీడియాలో పెట్టడం చేస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

● **తెలిపిన మంత్రి వేముల, కలెక్టర్**

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/నిజామాబాద్ సిటీ

దీపావళి పండుగను పురస్కరించుకుని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఉమ్మడి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరి జీవితాల్లో కష్టాలు అనే కారుచీకట్లు తొలగిపోయి, చిరుదివ్వెల వెలుగుల వలె అనునిత్యం సుఖ సంతోషాలు విలసిల్లాలని వారు ఆకాంక్షించారు.

నిజామాబాద్ సిటీ : దీపావళి పండుగను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకోవాలని హితవు పలికారు.

60 ఏండ్లలో లేని అభివృద్ధి తొమ్మిదేండ్లలో చేశాం

● **అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా**

నవతెలంగాణ-కంఠేశ్వర్

60 ఏండ్లలో లేని అభివృద్ధి తొమ్మిదేండ్లలో చేశామని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు. శనివారం నగరంలోని 8, 27వ డివిజన్‌లలోని సీతారాంనగర్, సాయినగర్, ఆనంద్‌నగర్, మేథారి బస్తి, రేణుకనగర్‌లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా మాట్లాడుతూ.. 'నిజామాబాద్ నగరంలో 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని కేవలం 9 ఏండ్లలో చేసి మీ ముందుంచాం. గత పాలకుల హయంలో నిర్లక్ష్యానికి గురైన అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతికన నిర్మించాం. ఎన్నికలు పూర్తయ్యాక 45కోట్లతో ప్రతి ఇంటికి ఉచితంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నిర్మిస్తాం. 2014కి ముందు మంచి నీటి ఇబ్బంది ఉండేది. మిషన్ భగీరథ ద్వారా ప్రత్యేక పైప్‌లైన్ నిర్మాణం చేసి ప్రతి ఇంటికి ప్రతి రోజు మంచి నీరు అందిస్తున్నాం. మరోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే 24 గంటలు మంచి నీరు అందిస్తాం. మరణించిన వ్యక్తిని గౌరవంగా సాగనంపేందుకు అధునిక సదుపా యాలతో వైకుంఠదామలు నిర్మించాం. మరోసారి ఆశీర్వదిస్తే నిజామాబాద్ నగరాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లడంతో పాటు, రైతు బీమా తరహాలో 93 లక్షల కుటుంబాలకు కేసీఆర్ బీమా, రూ.400లకే వంట గ్యాస్ సిలిండర్, ఆసరా పెన్షన్లు 5000, దివ్యాంగులకు 6000, అన్న పూర్ణ పథకం ద్వారా అందరికీ సన్న బియ్యాన్ని అందిస్తాం' అని ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పట్నం విక్రమ్‌గౌడ్, వెల్డింగ్ నారాయణ, అక్బర్ హుస్సేన్, బి.ఆర్.ఎస్ నాయకులు అంబదాస్, మెగా శ్రీను, పల్లికొండ అన్నయ్య, రంగు సీతారాం, మధు సుధన్, డి.గంగధర్, గరిపల్లి ప్రవీణ్, మచల్ పవన్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బిగాల


చేరిన వారికి కండువా వేస్తున్న భూపతిరెడ్డి

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని ఇందల్‌వాయి గ్రామానికి చెందిన మాజీ నీటి సంఘం చైర్మన్ గట్టు కడారి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. డాక్టర్ భూపతిరెడ్డి గెలుపు కోసం శాయశక్తులా కృషి చేస్తామని గట్టు కడారి వివరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కోరట్‌పల్లి ఆనంద్, ఎబిఎస్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోతీలాల్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు.. ఆరు అబద్ధాలు

- బీజేపీ, కాంగ్రెస్‌ను నమ్మితే ప్రజలు నట్టేట మునిగినట్లే
- నేను ప్రజల మనిషిని
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు కాదని, ఆరు అబద్ధాలని, బిజెపి, కాంగ్రెస్‌లను నమ్మితే ప్రజలు నట్టేట మునిగినట్లేనని, ప్రజలకు అరిగోసలు పెట్టిన కాంగ్రెస్‌ను ఈ ఎన్నికల్లో బొందపెడదామని నిజామాబాద్ రూరల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రూరల్ నియోజకవర్గంలోని సిరికొండ మండలం సర్పల్లి తాండ, పెద్దవాల్గొట్, పోత్నూర్, చిన్నవాల్గొట్, నర్సింగ్‌పల్లి, న్యావనంది, నారాయణపల్లి, జంగిలోడి తండా, జగదాంబ తండా, కుర్దుల్ పేట్, మైలారం, గ్రామాల్లో ప్రచారంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాజిరెడ్డి అనే వ్యక్తి ప్రజల మనిషి.. ప్రజల కోసం అనునిత్యం 24 గంటలు పని చేసే వ్యక్తి కావాలా..? మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి పనిచేయని పనికిమాలిన ప్రతిపక్ష నాయకులు కావాలా..? ప్రజలే తేల్చుకోవాలన్నారు. 10ఏండ్లుగా అందించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ మళ్లీ అధికారంలోకి వచ్చాక చేపట్టే కార్యక్రమాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రామాల రూపురేఖలు మారాయని, ఒకప్పుడు గ్రామాల్లో కరెంట్ ఉండేది కాదని, తాగడానికే నీళ్లు ఉండేవి కాదని, పశువులకు గడ్డి కూడా దొరకపోయేదని, ఇప్పుడూ ఏ గ్రామంలో చూసిన పచ్చని పంట పొలాలు, నిండుగా ఉన్న చెరువులతో కళకళలాడుతున్నాయని గుర్తు చేశారు. గ్రామాల్లో పెద్దఎత్తున సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ దయవల్ల మంత్రి పదవి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మరింత అభివృద్ధి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సిరికొండ మండల ఎంపీపీ సంగీత రాజేంద్ర, జడ్పీటిసి మాన్సింగ్ నాయక్, పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, సీనియర్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

దావఖాన వదిలి.. సేవచేసేందుకు వచ్చా..

- కాంగ్రెస్‌కు ఓటేస్తే ప్రతి ఇంటికి లబ్ది
- ' కాంగ్రెస్ పార్టీ రూరల్ అభ్యర్థి భూపతిరెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

దావఖాన వదిలి.. సేవచేసేందుకు వచ్చానని నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూపతిరెడ్డి అన్నారు. నిజామాబాద్ రూరల్‌లో 50 వేల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో 80 సీట్లతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన అన్నారు. మండలంలోని పుప్పాలపల్లి, మాదాపూర్, గన్యాతండా, బాల్‌నగర్, సికింద్రాపూర్, కేశ్‌పల్లి, పడకల్, కలిగోట్, చింతలూరు, కొలిప్యాక్ గ్రామాలలో నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూపతిరెడ్డి శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ గ్రామాన మహిళలు, రైతులు పెద్దఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కమలాపూర్, ఇతర గ్రామాలలో 200 నుంచి 300 ఎకరాల భూమిని సంపాదించుకున్నాడని ప్రజలకు ఏమి చేయలేదని ఆరోపించారు. ఎమ్మెల్యేగా ఉండి పని చేయనోడు మంత్రిగా గెలిపిస్తే అభివృద్ధి చేస్తానంటున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలందరికీ ఆర్టీసీ ప్రయాణం అందిస్తామని తెలియజేశారు. 2 యూనిట్ల వరకు కరెంటు ఇస్తామని చెప్పారు. కుటుంబంలో పెళ్లి చేస్తే ఒక లక్ష రూపాయలు, తులం బంగారం ఇవ్వనున్నట్టు తెలియజేశారు. రైతులకు రెండులక్షల రుణమాఫీ, వరికి క్వింటాకు రూ.2700 మద్దతు ధర ఇస్తామన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే ప్రతి ఇంటికి ఐదు సంవత్సరాలలో 20 లక్షల లాభం వస్తుందని భూపతిరెడ్డి ప్రజలందరికీ తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, మునిపెల్లి సర్పంచ్ సాయిరెడ్డి, మాజీ ఎంపీపీలు అప్పాల రాజన్న, మునిపల్లి అనంతరెడ్డి, బంగ్లా వసంతరావు, వినోద్, కాటిపల్లి నర్సారెడ్డి, గడ్డం సంజు రెడ్డి, గన్న లక్ష్మణ్, సుంకరి శ్రీనివాస్, సుంకారి బెంజిమెన్, గన్నా హరీష్, తలారి భరత్, పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు


ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి

ఎంసిఎంసి కేంద్రాన్ని సందర్శించిన వ్యయ పరిశీలకులు


ఎంసిఎంసి సెంటర్ పరిశీలన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) సెంటర్‌ను ఎన్నికల వ్యయ పరిశీలకులు చిన్మయ్ పాటిల్ ప్రభాకర్ (ఇండియన్ సివిల్ అకౌంట్స్ సర్వీస్), తాన్యాసింగ్ శనివారం పరిశీలించారు. ఎన్నికల సందర్భంగా ఎంసిఎంసి ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసిఎంసి కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. అంతకుముందు అబ్జర్వర్లు ఐ.డి.ఓ.సిలో నెలకొల్పిన కంట్రోల్ రూంను సందర్శించారు. 1950 టోల్ ఫ్రీ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, వాటిని పరిష్కరిస్తున్న తీరుతెన్నులు గమనించారు. చెక్‌పోస్ట్‌ల వద్ద ఎస్.ఎస్.టీ బృందాల పనితీరును, అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరును కంట్రోల్ రూంలో జీపీఆర్ఎస్ విధానం ద్వారా పర్యవేక్షిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అబ్జర్వర్ల వెంట అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ మకరందు, ఎంసిఎంసి కమిటీ సభ్య కార్యదర్శి ఎన్.పద్మశ్రీ, నోడల్ అధికారి పాపయ్య తదితరులున్నారు.

ధరలతో సామాన్యుని విలవిల

- కనిపించని దీపావళి వెలుగులు

టపాకాయల మోతలు చిన్నారుల కేరింతలతో నేల తల్లి నాట్యం ఆడితే మిరుమిట్లు గొలిపే కాంతులతో ఆకాశం ఆనంద తాండవం చేస్తుంది. వయసుతో నిమిత్తం లేకుండా స్థాయి భేదాలు మరిచి దీపావళి పండగ వచ్చిందంటే ఊరువాడ సందడే సందడి.. ఈ సంవత్సరం అనేక ప్రతికూలతలు సగటు జీవికి ఈ పండుగను భారం చేస్తున్నాయి.


బంతిపూల విక్రయాలు

నవతెలంగాణ-ఆర్మూర్

సామాన్య పేద మధ్యతరగతి కుటుంబాలలో సంవత్సరం పొడుగునా ఎదురైన సమస్యలు సంబరాలను దూరం చేస్తున్నాయి. ఆకాశాన్నంటిన ధరలు, చుట్టుముట్టిన వ్యాధులు అన్నదాతలకు కష్టాలు పట్టి పీడిస్తున్నాయి. ఇవన్నీ దూరమైన రోజు అసలైన దీపావళి అని సగటు జీవి ఆకాంక్షిస్తున్నాడు. పువ్వులు, పండ్ల ధరలు భారీగా పెరిగాయి. 150 పైన పువ్వులను అమ్ముతున్నారు. పట్టణంలోని కొత్త బస్టాండ్, మార్కెట్‌యార్డ్, పాత బస్టాండ్, అంగడి బజార్, మామిడిపల్లి చౌరస్తా, పెర్కిట్ తదితర ప్రాంతాలలో చిరు వ్యాపారులు ప్రమిదలు, పువ్వులు విక్రయాలు కొనసాగిస్తున్నారు.

అన్నదాతల ఇంట కన్నీరే..

ఆరుగాలం కష్టపడి పంటలు సాగు చేస్తున్న రైతులకు అడుగడుగునా కష్టాలు వెంటాడుతున్నాయి. అకాల వర్షాలు, నకిలీ విత్తనాలు దళారుల రాజ్యంతో అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు. ఇటు ప్రకృతి ప్రకోపానికి అటు పాలకుల చేష్టలకు రైతన్న ప్రతి సంవత్సరం బలవుతూనే ఉన్నాడు.

ఇంటింటా వ్యాధుల గోల..

ఇంటింటా ఒకరు మంచంపై ముక్కుతూ మూలుగుతూ కనిపిస్తున్నారు. విష జ్వరాలు వణికిస్తున్నాయి. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా జ్వరాలు గాలివాటంలో చుట్టుముత్తాయి. అడుగడుగునా చెత్తాచెదారం ఊరువాడల్లో పేరుకుపోయిన వ్యర్థాలతో బతుకులు బక్క చిక్కుతున్నాయి. మున్సిపాలిటీలు, పంచాయతీ, వైద్యశాఖ, వైద్యులు నామమాత్రపు పనులతో చేతులు దులుపుకుంటున్నారు.

గల్ఫ్, ఆన్‌లైన్ మోసాలతో..

ఉమ్మడి జిల్లాల నుంచి బతుకు దెరువు నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లేందుకు యువత ఏజెంట్ల మాయమాటలు నమ్మి మోసపోతున్నారు. ఆన్లైన్ మోసాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

లక్ష్మి కటాక్షం కోసం అభ్యర్థుల ఆరాటం..

ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు లక్ష్మి కటాక్షం పొందేందుకు సిద్ధమవుతున్నారు. సామాన్య ప్రజానీకాన్ని ఆకర్షించేందుకు పావులు కదుపుతున్నారు. ఎత్తులకు పైఎత్తులు వేస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు హామీల వర్షాలను గుప్పిస్తున్నారు.

అడుగడుగునా బకాసురులు..

నరకాసురుని వాద జరిగిన రోజు దీపావళి జరుపుకుంటున్నాం. ఆనాటి నరకాసురుని సంగతి ఏమిటో కానీ ఇప్పుడు అడుగడుగునా బకాసురులు జనాల్ని జలగళ్ల పీడిస్తున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు వారు వీరు అని కాకుండా అంతటా ఇలాంటి బకాసురులే. పండగ అంటే పరవశం కానీ మారుమూల గ్రామాల్లో ఎక్కడ దీపావళి వెలుగులు కనిపించడం లేదు.

ఖిల్లా డిచ్‌పల్లిలో ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి గ్రామంలో సర్పంచ్ రాధా క్రిష్ణరెడ్డి, బీఆర్ఎస్ మండల మహిళ విభాగం అధ్యక్షురాలు పుప్పాల గీత అధ్వర్యంలో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాధా క్రిష్ణరెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి బుచ్చమ్మ, సవిత, యశోద తదితరులు పాల్గొన్నారు.

షకీల్ గెలుపు ఖాయం : ఎంపీపీ శ్రీనివాస్

నవతెలంగాణ-ఎడపల్లి

బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ గెలుపు ఖాయమని ఎంపీపీ కే శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని అంబం(వై), బ్రాహ్మణపల్లి తదితర గ్రామాలలో ఎమ్మెల్యే సతీమణి ఫాతిమాతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 60 సంవత్సరాలలో జరగని అభివృద్ధి కేవలం తొమ్మిదేళ్ల కాలంలోనే చేపట్టారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే సతీమణి ఫాతిమా అయేషా బేగం సైతం ప్రచారంలో పాల్గొని ఆమె మాట్లాడారు. బోధన్ నియోజకవర్గ అభివృద్ధికి తన భర్త ఎమ్మెల్యే మహమ్మద్ షకిల్ అమీర్ నిరంతరం కృషి ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారంలో తానాకలన్ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ బిల్లా సుమలత అనిల్‌రెడ్డి, ఎడపల్లి సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్, బాపునగర్ ఉప సర్పంచ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ

వాలీబాల్ పోటీలకు ఆదర్శ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఈనెల పది నుంచి 12 వరకు జరిగే అండర్ 19ఎస్‌జీఎఫ్ వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు డిచ్‌పల్లి మండల కేంద్రంలోని ఆదర్శ కళాశాల విద్యార్థి శ్రీనివాస్ నాయక్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ గణేష్ కుమార్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10, 11, 12, మూడు రోజుల పాటు పోటీలు సిద్దిపేట జిల్లాలో జరుగుతాయని వివరించారు. కళాశాల నుండి విద్యార్థి ఎంపిక కావడం పాట్ల పిడీ కొటాల సంజీవ్ అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ గడపగడపకు ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని మోపాల్, వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ కేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకూ శనివారం ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ.. రూరల్ నియోజకవర్గంలో ఇప్పటికీ రోడ్లు సరిగా లేవని, ముఖ్యంగా మోపాల్ మండలం చాలా వెనుకబాటుకు గురైందని అన్నారు. జిల్లాకు కూతవేటు దూరంలో ఉన్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని చెప్పారు. వచ్చేది మన కాంగ్రెస్ ప్రభుత్వమని ఖచ్చితంగా భూపతిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు సాయిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా బీఆర్ఎస్



ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-బోధన్

ప్రజలకు నిత్యం అండగా ఉండేది బీఆర్ఎస్ పార్టీ అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టెపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివసాయి పటేల్ అన్నారు. శనివారం మండలంలోని పెంటాఖుర్దు గ్రామంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రస్తుత ఎన్నికల మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మరోసారి బోధన్ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ షకీల్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలుపొందించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షులు అన్వర్‌ఖాన్, నాయకులు శ్రీహరి పటేల్, పాపిరెడ్డి, నడిపి మక్కయ్య, రాములు, మోహన్, సాయిలు, దత్త, దశరథ్, గంగారాం, గంగుల అబ్బు, సాయిబాబు, రాజేష్, గంగారాం, సయ్యద్ హైమద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ షాపు దగ్ధం

- రూ.30లక్షల ఆస్తినష్టం



దగ్ధమయిన ఎలక్ట్రికల్ షాపు

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మండల కేంద్రంలోని శ్రీనివాస ఎలక్ట్రికల్ అండ్ ఇంజనీరింగ్ షాపు ప్రమాదవశాత్తు పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న దుకాణం యజమాని పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి వెంటనే సమాచారం అందించారు. సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. దుకాణం యజమాని నితీన్ చారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. దాదాపు రూ.30లక్షల ఆస్తినష్టం వాటిల్లిందని దుకాణం యజమాని ఆవేదన వ్యక్తం చేశారు.

ఫైనాన్స్ కంపెనీల ఆగడాలను అరికట్టాలి

- జిల్లా అధ్యక్షులు కటారి రాములు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల ఆగడాలను ప్రభుత్వం అరికట్టాలని ఆటో యూనియన్ నిజామాబాద్ (సిఐటియు అనుబంధం) జిల్లా అధ్యక్షులు కటారి రాములు అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రైవేట్ ఫైనాన్స్ యాజమాన్యాలు ప్రజల వద్ద నుంచి డాక్యుమెంట్ చార్జీలు అధిక వడ్డీలు అంటూ విచ్చలవిడిగా సొమ్మును దోచుకుంటూ పేదల అవసరాన్ని పెట్టుబడిగా మార్చుకొని ప్రభుత్వ నిబంధనలను సైతం తుంగలో తొక్కుతూ జీఎస్టీ సైతం బాధితుల నుంచి వసూలు చేస్తూ మరింత అప్పులలో కూరుకపోయే విధంగా హింసిస్తున్నారని తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర ఫైనాన్స్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు కటారి రాములు

చేశారు. ఒక్క నెల కట్టకపోయినా తమ వద్ద నుంచి వెహికిల్‌ను లాక్కువెళ్లి ఉపాధి లేకుండా నిరాశ్రయులుగా చేస్తున్నారని, ఆర్బీఐ నిబంధనల ప్రకారం వడ్డీ రేటు తగ్గించి కనీసం మూడు నెలల వరకు ఇన్‌స్టాల్మెంట్ కట్టుకునే విధంగా డాక్యుమెంట్ చార్జీలు అందరికి సౌకర్యవంతంగా వెహికిల్ లోన్ అందించే విధంగా చూడాలని అన్నారు. నిబంధనలు పాటించని ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలపై చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం కష్టజీవుల పక్షాన నిలబడాలని ఆయన అన్నారు. లేనిపక్షంలో ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల ఎదుట నిరసన చేస్తూ ప్రభుత్వానికి మొత్తం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు సయ్యద్ రఫీ, సయ్యద్ ఇర్ఫాన్, కృష్ణ, పండరి తదితరులు పాల్గొన్నారు.

అభాగ్యులను ఆదుకున్న ఘనత కేసీఆర్‌దే

- ఎంపీపీ బుద్దె సావిత్రి

నవతెలంగాణ-బోధన్

సమాజంలో నిరాదరణకు గురవుతున్న అభాగ్యులకు అండగా ఉండి ఆదుకుంటున్నది ముఖ్యమంత్రి కేసీఆరేనని బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి అన్నారు. శనివారం సాలూర మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధులకు కేవలం 200 రూపాయల పింఛను మాత్రమే ఇచ్చేదని, దాంతో వారికి సరిపోక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడ్డాయని అన్నారు. కానీ నేటి కేసిఆర్ ప్రభుత్వం వృద్ధులతో పాటు వితంతువులకు, ఒంటరి మహిళలకు రూ.2వేల నుంచి, 3వేల చొప్పున పింఛన్లు అందిస్తూ ఆదుకుంటున్నారని గుర్తు చేశారు. దాంతో బడుగు బలహీన వర్గాల కుటుంబాలు ఎలాంటి లోటు లేకుండా సంతోషంగా గడుపుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. మరోసారి తెలంగాణ ప్రభుత్వం అధికారంలో వస్తే ఈ పింఛన్లను ఐదువేల రూపాయలకు



ప్రచారంలో మాట్లాడుతున్న ఎంపీపీ సావిత్రి

పెంచుతుందని అన్నారు. కావున వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు తప్పనిసరిగా కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే షకీల్ ఆమీర్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ ర్యాలీలో బీఆర్ఎస్ ముఖ్య నేత బుద్దె రాజేశ్వర్, సొసైటీ చైర్మెన్ జనార్దన్, వెంకటి పటేల్, గాండ్ల రాజేశ్వర్, శివకాంత్ పటేల్, పింఛన్లు అందుకనే వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను విమర్శించే స్థాయి రేఖ నాయక్‌కు లేదు

- రైతు సమన్వయ సమితి మండల కార్యవర్గ సభ్యులు జమున

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

సీఎం కేసీఆర్‌ను విమర్శించే స్థాయి రేఖా నాయక్‌కు లేదని రైతు సమన్వయ సమితి మండల కార్యవర్గ సభ్యులు జమున బాయ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశం ఆమె మాట్లాడుతూ.. కెసిఆర్ రేఖ నాయక్‌కు టికెట్ ఇవ్వకపోవడంతో



కార్యవర్గ సభ్యులు జమున

కెసిఆర్‌ను ఇష్టం వచ్చినట్టు తిట్టడం సరైనది కాదన్నారు. టికెట్ ఇవ్వకుంటే తిడతావా రెండుసార్లు ఎమ్మెల్యే గెలిచి ఇప్పటివరకు ఎన్నో ప్రభుత్వ పథకాలు పొంది, తిన్నింటి వాసాలు లెక్కబెడుతుందని జమున ఆరోపించారు. 'టికెట్ ఇస్తే సార్ అంటావ్.. టికెట్ ఇవ్వకుంటే అరే కేసీఆర్ అని తిడతావా'?. జాగ్రత్త.. కేసిఆర్‌ను తిడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమెను హెచ్చరించారు.

మేనిఫెస్టోలో మా సమస్యలు పొందుపరిచిన వారికే మద్దతు

- బాల్కొండ నియోజకవర్గ కారోబార్లు

నవతెలంగాణ-ఏర్గట్ల

మేనిఫెస్టోలో మా సమస్యలు పొందుపరిచిన వారికే మద్దతు తెలుపుతామని కారోబార్లు స్పష్టం చేశారు. బాల్కొండ నియోజకవర్గ కారోబార్ల సమావేశాన్ని శనివారం మోర్తాడ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కరోబార్ల, సిబ్బంది సమస్యలపై ఏ పార్టీ అయితే సమస్యలను మేనిఫెస్టోలో పొందుపరుస్తుందో ఆ పార్టీకే తమ పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 50 వేల మంది సిబ్బంది ఉన్నారని వారి ఓటు బ్యాంకు సుమారు 4 లక్షల 50 వరకు ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ గ్రామపంచాయతీ కరోబార్ల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిల్క మారుతి, సంయుక్త కార్యదర్శి జంబోతుల సాయన్న, బాల్కొండ నియోజకవర్గ కారోబార్లు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కారోబార్లు

కాంగ్రెస్‌లో చేరిన సావెల్ సర్పంచ్ భర్త



కాంగ్రెస్‌లో చేరిన పలువురు

నవతెలంగాణ-మెండోరా

మండలంలోని సావెల్ సర్పంచ్ నేల్ల లావణ్య భర్త లింగన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మోర్తాడ్‌లోని సునీల్‌రెడ్డి తన నివాసంలో పార్టీ కండువాలు కప్పి లింగన్నతో పాటు వడ్డెర యూత్ సభ్యులు, గ్రామస్తులు ఒడ్డెం నడ్పన్, గొల్ల బక్కన్న, రత్నపురం సంటన్నను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముత్యంరెడ్డి, సుమో రాజేశ్వర్, ఆరేపల్లి మురళి, ఆరెపల్లి గంగాధర్, కోడిచర్ల సర్పంచ్ భర్త రవి తదితరులు పాల్గొన్నారు.

దండిగుట్టలో గడపగడపకూ కాంగ్రెస్



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దండిగుట్ట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ధనుంజయ, నాగభూషణం రెడ్డి, సాయిరెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరు సుదర్శన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలుపొందించాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు చేతి గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని వారన్నారు. కార్యక్రమంలో బి.రవి, గ్రామ అధ్యక్షులు రామ్ చందర్, చరణ్ సింగ్, ప్రకాష్, చందర్ నాయక్, బోసు బాబు, బి.వెంకటి, గంగాధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం పొందని ఇల్లు లేదు..

అభివృద్ధి కాని గ్రామం లేదు

- ఎన్నికల ప్రచారంలో

బీఆర్ఎస్ అభ్యర్థి హన్మంత్‌షిండే

నవతెలంగాణ-జుక్కల్

బీఆర్ఎస్ హయాంలో ప్రతి ఇంటికీ ఏదో ఒక సంక్షేమ పథకం అందిందని, ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందని ఆ పార్టీ జుక్కల్ అభ్యర్థి హన్మంత్‌షిండే తెలిపారు. మరోసారి కారుగుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే.. మరిన్ని పథకాలు, మరింత అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు. జుక్కల్ మండలంలో ఆయా గ్రామాల్లో షిండే శనివారం ప్రచారం నిర్వహించారు. సావర్ గావ్, వజ్రఖండి, మైలార్, సోపూర్, మధురాతాండా, డోన్గాం, బంగారు పల్లి, దోస్పల్లి, మైబాపూర్, గుండూర్, జుక్కల్‌లలో ప్రచారం నిర్వహించారు. వజ్రఖండి, మైలార్‌లో మహిళలు మంగళ హరతులు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. కాంగ్రెస్, బీజేపీ నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సావర్‌గావ్‌లో కళ్యాణ లక్ష్మీ 41, అసర పెన్షన్ 78, కంటి వెలుగు 91, రెతుబంధు 2వందల 85 మంది, కేసీఆర్ కిట్ అందించామని, సబ్ స్టేషన్ మంజూరు చేసామని, సోపూర్ లో అసర 1వంద 21మంది, కంటు వెలుగు 84మంది, రైతుబంధు 4వందల 10, కేసీఆర్ కిట్ 70 మంది కి ఇచ్చామని అన్నారు. మధురాతాండా, శక్తినగర్, స్వగ్రామం డోన్గాంలో అన్ని రం గాలలో అభివృద్ధి చేశామని, రాబోయే ఎలక్షన్లలో కారు గుర్తుకు ఓటు వేసి అత్యదిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక బిడ్డను కాబట్టి కడుపులో పెట్టు కోవాలని తనను గెలించి కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే నియోజ వకర్గంలోని 12 వేల దళితులకు అందరికి దళిత బంధు వచ్చే విధంగా ముఖ్యమంత్రి సహకారంతో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసి లు, గ్రామ పార్టీ అద్యక్షులు, యువనాయకులు, శివాజీ పటేల్ సోపూర్, సంతోష్ పటేల్ వజ్రఖండి, నీలుపటేల్, సాయాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి హన్మంత్‌షిండే

కాంగ్రెస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఎల్లారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ ఆధ్వర్యంలో శనివారం పార్టీలో చేరారు. వారికి మదన్ మోహన్ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. తిర్మన్‌పల్లి మర్కల్ గ్రామాలకు పార్టీ లోకి చేరారు. పీఏసీఎస్ డైరెక్టర్ మధుసుధన్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ భాస్కర్‌రెడ్డి, రాజప్ప, పూల్ సింగ్, గంగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పరమేష్ రమేష్ రెడ్డి, విరేషం, శేఖర్, బాలయ్య, రాజు, నర్సింలు, వివిధ పార్టీల చెందిన నాయకులు చేరారు.



కాంగ్రెస్‌లో పార్టీలో చేరిన పలువురు

ప్రభుత్వ భూములు పేద ప్రజలకే

- బిఎల్ఎఫ్ కామారెడ్డి నియోజకవర్గ

అభ్యర్థి సిద్ధిరాములు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూమిని ఒక గుంట, ఒక గజం ను కబ్జా కానివ్వను అని బిఎల్ఎఫ్ కామారెడ్డి నియోజకవర్గ అభ్యర్థి సిరిగాద సిద్ధిరాములు అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని టేక్రియాల్, రామేశ్వర్ పల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం కామారెడ్డి నియోజకవర్గంలో పోటీ చేస్తున్న పెట్టుబడిదారులకు ఓటు వేసినట్లయితే వాటిని తిరిగి సంపాదించుకునేందుకు ప్రభుత్వ భూములతో పాటు మీ భూములను కబ్జా చేసి అమ్ముకొని అవకాశం ఉందన్నారు. డబ్బులు ఇచ్చి ఓటును కొంటున్న వారు.. రేపు ఆ డబ్బులను ఎలా సంపాదించుకోవాలని ఆలోచనలో అతను ఉంటాడని అన్నారు. నిజాయితీగా ఓటు వేస్తే ఆ ధైర్యమే వేరుగా ఉంటుంది, ఒక్కసారి మీరు ఆలోచించి ఓట్లు వేయాలి అన్నారు. ప్రచారంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు, యం, ఆంజనేయులు, వడ్ల, సాయి కృష్ణ, బిఎల్ఎఫ్, బిఎల్ పి,జిల్లా నాయకులు, సైయ్యద్, కర్రెవార్, నాహేష్,గంగామణీ, మల,లక్ష్మి రాఐ,స్వప్న, అరుణ్, ప్రసాద్, కూచని శ్రీ నివాస్,తదితరులు ఉన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న బిఎల్ఎఫ్ నాయకులు

మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ పార్టీలో చేరిక



కాంగ్రెస్‌లో చేరిన పలువురు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట మండలం కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏదుల్ గాజుల శనివారం తాడ్వాయి మండల కేంద్రంలోని పార్టీ మండల అధ్యక్షుడు జంగం రాజు నివాసంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ కాండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాజీ ఎంపిటిసి మాట్లాడుతూ మదన్ మోహన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహిద్, ఎల్లమయ్య, అశోక్, సంద, బాలయ్య, కిషోర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పతియోద్దీన్, ఉప సర్పంచ్ కౌడ రవి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కాంగ్రెస్ ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తూర్పు రాజు ఆధ్వర్యంలో మండలంలోని మేడిపల్లి, నెరల్, తిప్పారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రచార కార్యక్రమం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేయాలని మదన్ మోహన్ గెలిపించాలని ప్రజలనువేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూర్పు రాజు, మనోహర్ రావు,కిషన్,సర్దార్, సంగని బాబా, బొమ్మని బాలయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీసీలను అణిచివేసింది కాంగ్రెస్సే

- జాజాల సురేందర్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాజాల సురేందర్ విలేకరులతో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు బిసిలను అణిచి వేసేందుకు ప్రయత్నం చేసింది తప్ప పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ ప్రకటించడం దయ్యాలు వేదాలు వల్లించడం లాంటిదే అని విమర్శించారు. బిసి డిక్లరేషన్ ఒక డ్రామా మాత్రమే అని, ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. గతంలోనూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 4,5 బిసి ఎమ్మెల్యేలు ఉన్నారని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుంచి బిసి అభ్యర్థులు పోటీ చేయడం కూడా అవసరం లేదని అనుకుంటూ బిసిలను పక్కన పెట్టిన ఘనత టిపిసిసి అధ్యక్షునిదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 34 మంది బిసిలకు టికెట్ ఇస్తానని 22 మందికి టికెట్ ఇవ్వడం బట్టి చూస్తుంటే, కోట్ల రూపాయలకు టికెట్ లను అమ్ముకున్నట్లు తెలుస్తుందని అన్నాను. బిసిలకు సముచిత స్థానం కల్పించింది సీఎం కేసీఆర్ సర్కార్ అని అన్నారు. 15 నాడు కేసీఆర్ భారీ బహిరంగ సభకు ఏర్పాటు చేస్తున్నట్లు కార్యకర్తలు భారీ ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సతీష్, నాగిరెడ్డి పేట్ జడ్పీటిసి మనోహర్ రెడ్డి, సొసైటి చైర్మన్ ఎగుల నర్సింలు, నాయకులు ఇమ్రాన్, తిరుపతి, తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాజాల సురేందర్

బాలల సంక్షేమం.. చెత్తకుప్పల్లో

- సంక్షేమ చట్టాలున్నా అమల్లో నిర్లక్ష్యం

నవతెలంగాణ-మద్నూర్

బాలల సంక్షేమం కోసం అనేక చట్టాలున్నా.. అవి చిత్తుకాగితాలకే పరిమితమవుతున్నాయి. పొద్దంతా చెత్తకుప్పల్లో చిత్తుకాగితాలు ఏరుకొని వెళ్తే.. కడుపునిండా తిండి దొరికే పరిస్థితి ఉంది. తెల్లవారగానే బాలల బతుకులు చెత్త కుప్పల్లో దర్శనమిస్తున్నాయి. కూటికోసం కోటి విద్యలు అంటారు.. దీంతో పొట్టనింపుకునేందుకు పనులు చేయక తప్పడం లేదు. ప్రభుత్వాలు ఎన్ని మారినా ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న బాలల బతుకులు మారడం లేదు. ఎందుకంటే నిరుపేద కుటుంబం జీవించాలంటే పనులు చేయక తప్పడం లేదని దానికి చిన్నారులు తెల్లవారగానే ప్రాణం చిన్నదైనా బరువు పెద్దగా మోస్తూ చెత్తకుప్పల్లో పాత ఇనుప సామాను ఏరుకుంటూ వాటిని అమ్ముకొని వచ్చిన డబ్బులతో పొట్ట నింపుకుంటున్నారు. కుటుంబానికి ఆదాయం సమకూరుస్తున్నారు. రెక్కాడితే గాని డొక్కాడితే గాని నిరుపేద కుటుంబాల పట్ల ప్రభుత్వాలు మారినా వారి పరిస్థితి మారడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

బాలల బతుకుల పట్ల ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చినా వాటి అమలుకు నోచుకోలేదు అనడానికి తెల్లవారగానే బాలల బతుకులు చెత్తకుప్పల్లో కనిపించే దృశ్యాలే నిదర్శనంగా చెప్పవచ్చు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి బాలల బతుకులు పట్ల నిరుపేద కుటుంబాల పట్ల ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.



చెత్త ఏరుతున్న పిల్లలు

ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని శెట్టిపల్లి సంగారెడ్డి గ్రామంలో శనివారం బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించినట్టు పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్ తెలిపారు. జాజాల సురేందర్‌ను రెండోసారి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు.

బహిరంగ ప్రకటన

బాలరాజు గుగులోత్ పై 2020 సం"లో డిచ్‌పల్లి పి.ఎస్ లో ప్రభుత్వ భూమి కబ్జా యత్నం, అట్టీ భూమి నుండి పిర్యాదిని నడవనియకుండా, బెదిరింపుల ఆరోపణ కింద **FIR NO**-125/2020, **U/S** 427, 447, 341, 506, 15**3AR/W**34 **IPC FIR** లో **A**3 గా నమోదు అయినట్లు, ప్రస్తుతం సి.సి.నం.1932/2021 నిజామాబాద్ ఎక్సైజ్ కోర్టులో కేసు పెండింగ్ లో వున్నట్లు, 2023 జనరల్ అసెంబ్లీ ఎన్నికల్లో బాలరాజు గుగులోత్ గ్రా, డి.బి.తాండ, దర్పల్లి మండలం నివాసి నిజామాబాద్ రూరల్ నియోజక వర్గం నుండి స్వతంత్ర ఎం.ఎల్.ఎ అభ్యర్థి గా బరిలో వున్నట్లు తను సమర్పించిన ఎన్నికల అఫిడవిట్ లో పేర్కొన్నారు, కావున ఎన్నికల నియమావళి ప్రకారం వార్త ప్రచురించడం జరిగింది.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT NIZAMABAD
ARB. No. 216 Of 2022

Between:-
M/s. Kapil Chits (Kakatiya) Pvt Ltd., Kanteshwar Branch.
.... Disputant
And
Katakam Shiva Kumar & Others
.... Opponents

To,
OP-5 Katakam Shobha Rani, W/o. Late Katkam Shiva Kumar, aged: about 40 years, Occ: House Hold, R/o. H.No : 4-37, Pochampad, Soanpet, Balkonda Mandal, Nizamabad Dist. (The Opponent No1 died, the Wife of Opponent No.1 is the legal representative)
...Opponent No.5

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **29-11-2023 by 11:00 A.M.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //

Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD.

ఎనీ టైం మద్యం

- ఎక్సైజ్ పెంచిపోషించిన బెల్టుషాపుల్లో విరివిగా మద్యం
- ఎన్నికల వేళ.. మరింత జోరు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ఎక్సైజ్ శాఖ పెంచిపోషించిన బెల్టు షాపులు.. ఎన్నికల వేళ మరింత రెచ్చిపోతున్నాయని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సమయంతో సంబంధం లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు అందుబాటులో మందు లభ్యమవుతుంది. దీంతో గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోంది. కట్టడి చేయాల్సిన అధికారులకు బెల్టు నిర్వహకులతో ఒత్తిడి వస్తున్నట్టు సమాచారం. ఇన్ని రోజులు 'మాములు'గా కొనసాగించిన బెల్టుషాపులపై ఇప్పుడు ఎందుకు దాడులు చేస్తున్నారని ఎదురుప్రశ్నలు వస్తున్నాయి. దీంతో తూతూమంత్రంగా అక్కడక్కడ దాడులు చేసి మద్యం పట్టు కుంటున్నట్టు చేస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

ఎన్నికల పుణ్యమాని గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టుషాపుల్లో 24 గంటల పాటు మద్యం అక్రమ వ్యాపారం యథేచ్చగా కొనసాగుతున్నది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా మద్యం పాలసీకి వ్యతిరేకంగా.. బాన్సువాడ నియోజకవర్గంలోని గ్రామాల్లో గల్లీ గల్లీలో రేయింబవళ్లు మద్యం అందుబాటులో ఉంచుతున్నారు. కట్టడి చేయాల్సిన అధికారులు నోరు మెదపకపో వడంతో ఎంఆర్పీ ధరల కంటే అధికంగా విక్రయిస్తూ.. మద్యం ప్రియుల జెబులకు చిల్లు కొడుతూ బెల్టుషాపుల నిర్వహకుల అక్రమ వ్యాపారం మూడు పువ్వులు.. ఆరుకాయాలుగా యథేచ్చగా కొనసాగుతున్నది. శుక్రవారం నసురుల్లాబాద్ మండలంలోని మిర్జాపూర్ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని బాన్సువాడ ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అలాగే వివిధ గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు ప్రజలు కోరుతున్నారు. అధికారికంగా మద్యం దుకాణాలను పొందిన వారే గ్రామాలకు మద్యాన్ని సరఫరా చేసి.. బెల్టు షాపుల నిర్వహకుల ద్వారా విక్రయించి, అధిక లాభాలను గడిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వైన్స్ షాపు నుంచే గ్రామాలకు మద్యం సరఫరా అవుతుంది. బెల్టు షాపు నిర్వహకుడి నుంచి ఎంఆర్పీ ధరకంటే అధనంగా డబ్బులు తీసుకుని ఎవరైనా వస్తే తాము చూసుకుంటామని మీరు నిశ్చితంగా మద్యం విక్రయాలు జరుపుకోవాలని భరోసానిస్తున్నట్లు సమాచారం. బెల్టు షాపు నిర్వహ కులు ఆటోలలో... ద్విచక్ర వాహనాలపై మద్యం బాటిళ్లను బహిరంగంగానే తీసుకెళ్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాల నిర్వహణ గ్రామాల్లో బెల్టు షాపుల ఏర్పాటు యధేచ్చగా కొనసాగుతుండడంపై అధికారుల అండదండలు నిర్వహకులకు ఉన్నట్లుగా తెలుస్తోంది. గ్రామంలోనే బెల్టు దుకాణాలు సుమారుగా 8 వరకు ఉంటాయని అధికారులు ఏం చేస్తున్నారని కట్టడి చేయాల్సిన బాధ్యత మీపై లేదా అంటూ మహిళలు ప్రశ్నించారు. అయినా అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కో గ్రామంలో సుమారుగా 8 నుంచి 10 వరకు బెల్టు షాపులు ఉన్నాయంటే అధికారుల అలసత్వం ఏపాటిదో తెలుస్తోంది.


మద్యంను పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు

వైన్స్ షాపుల ఉన్నా.. బెల్టు షాపు తప్పనిసరి

ప్రభుత్వం నిర్ణయించిన మద్యం దుకాణాల ఉన్నచోట్లలోనూ బెల్టుషాపుల నిర్వహణ తప్పనిసరిగా మారింది. వైన్స్ షాపుల నిర్వహణ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహించాల్సి ఉంటుంది. వైన్సు షాపులు మూసేసిన తర్వాత కూడా బెల్టు షాపు రూపంలో మద్యం విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయనడంలో ఏలాంటి సందేహం లేదు. ఎంఆర్పీ ధర కంటే అదనంగా క్వాటర్ బాటిల్పై రూ.30 నుంచి రూ.40 వరకు, బీరు బాటిల్పై అదనంగా రూ.50 వరకు వసూలు చేస్తున్నారు. మద్యం ప్రియులు సైతం చేసేదిలేక అధిక ధరలకు మద్యాన్ని కొనుగోలు చేసుకుంటున్నారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాల్లో ఒక్క సీసా మాత్రమే ఇవ్వాలని ఎక్సైజ్ అధికారులు నిబంధనాలు ఉన్నాయి. ఎన్నికలవేళ ప్రచారంలో నిమగ్నమైన కార్యకర్తలు ప్రచారం చేసి అలసిపోయిన వారికి క్వార్టర్ ఇవ్వాల్సిందే. రాత్రివేళ బెల్టు షాపులో తప్ప మద్యం ఎక్కడ లభించకపోవడంతో ఎన్నికల ప్రచారంలో నిమగ్నమైన కార్యకర్తలు బెల్టు షాపులపైనే ఆధారపడి ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్న బెల్టు షాపులపై నిగా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన


పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న అబ్జర్వర్ ఖయ్యూం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన మోతె, లింగంపెట్, సజ్జన్ పల్లి, షెట్పల్లి సంగారెడ్డి పోలింగ్ కేంద్రాలను పోలీస్ అబ్జర్వర్ ఖయ్యూం శనివారం సందర్శించారు. అక్కడ పోలింగ్ కేంద్రాలతో పాటు సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు లింగంపేట్ ఎస్ఐకి సూచించారు. శాంతిభద్రతలకు విగాథం కలిగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు వేసుకునేలా పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట లింగంపేట్ ఎస్సై ప్రభాకర్ సిబ్బంది ఉన్నారు.

ప్రజా సంక్షేమం పోచారంతోనే సాధ్యం


ప్రచరాం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రజలందరికీ చేరేలా కృషి చేస్తున్నారని, బాన్సువాడ నియోజకవర్గం లో అభివృద్ధి సంక్షేమం పథకాలు ప్రజలకు చేరాలంటే స్పీకర్కు ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు పెరిక శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలో ఇంటింటికి బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి స్పీకర్ పోచారం ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్, ప్రభాకర్ రెడ్డి, సాయిరాం ,చంద్రగౌడ్, భాస్కర్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

సూక్ష్మ పరిశీలకుల
ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి


సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

నవతెలంగాణ-కామారెడ్డి

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా సాధారణ పరిశీలకుల సమక్షంలో సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ శనివారం యెన్.ఐ.సి. సమావేశ మందిరంలో సాధారణ పరిశీలకులు ఛిఫంగ్ అర్థర్ వర్చ్యాయియో, జగదీశ్ పర్యవేక్షణలో జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ పారదర్శకంగా ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. జిల్లాలోని మూడు నియోజక వర్గాలతో పాటు బాన్సువాడలో కొన్ని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణకు 126 మంది మైక్రో అబ్జర్వర్లు అవసరం కాగా 29 శాతం అధికంగా ర్యాండమైజేషన్ ద్వారా 164 మందిని ఎంపిక చేసి ఆయా నియోజక వర్గాలకు కేటాయించారు. అట్టి ఉత్తర్వులను సంబంధిత రిటర్నింగ్ అధికారుల ద్వారా అందజేస్తూ ఈ నెల 25న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పరిశీలకుల ద్వారా శిక్షణ ఇవ్వనున్నామని కలెక్టర్ తెలిపారు. రెండు లేదా అంతకు మించి పోలింగ్ కేంద్రాలు ఒకే ప్రాంగణంలో ఉన్న 126 లొకేషన్స్ క్లోని 285 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేలా చెక్ లిస్ట్ ప్రకారం మాక్ పోలింగ్, ఏర్పాట్లు, తదితర కార్యక్రమాలను సూక్ష్మ పరిశీలకులు పర్యవేక్షిస్తారని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు రాజారామ్, రఘునాథ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులుంటే చేయొచ్చు

కామారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాల ఎన్నికల అంశాలకు సంబంధించి ఎన్నికల సాధారణ పరిశీలకులు ఛిఫంగ్ అర్థర్ వర్చ్యాయియోకు ఫిర్యాదు చేయవచ్చని జిల ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ తెలిపారు. పరిశీలకులు అన్ని పనిదినాలలో ఉదయం పదిన్నర నుండి మధ్యాన్నం 12. 30 వరకు కలెక్టరేట్ లోని 102 గదిలో అందుబాటులో ఉంటారని, ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు పరిశిలకులను నేరుగా కలవవచ్చని ఆయన తెలిపారు. లేదా వారి ఫోన్ నెంబరుకు 6304108748కు, లేదా ఏ మెయిల్ generalobserverkmrac@gmail.comకు ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

కేసీఆర్ పాలనకు చరమగీతం పడాలి

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట లక్ష్మీ కాంతారావు

నవతెలంగాణ-పిట్లం

సీఎం కేసీఆర్ పాలనకు చమర గీతం పాడాలని జూకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. శనివారం మండలంలోని హస్నాపూర్, తిమ్మానగర్, కంబాపూర్ , గోద్మేగావ్ , కారేగావ్ , ధర్మారం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సెంటిమెంట్ మీద గెలిచి తెలంగాణ పదాన్ని కొట్టిపారేసి బీఆర్ఎస్ నినాదము పలుకుతున్నప్పుడు తెలంగాణలో ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. నియోజకవర్గంలో ఒక్క మున్సిపాలిటీని ఏర్పాటు చేయలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్లు అందిస్తామని ప్రగల్భాలు పలికి ఏ ఒక్క లబ్ధిదారునికి డబుల్ బెడ్ రూమ్ అందించలేదని అన్నారు. ఇలాంటి దగుల్బాజీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే ప్రతి మహిళకి 2500 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. గృహ అవసరానికి 500 రూపాయలకె వంటగ్యాస్ అందిస్తామని హామీ ఇచ్చారు. రైతుల పంట రుణాలు 2 లక్షల రూపాయల వరకు మాఫీ చేస్తామన్నారు. ప్రతి గ్రామంలో నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని అన్నారు. ప్రతి రైతుకు పంట పెట్టుబడి సహాయానికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. అలాగే కౌలు రైతులకు సైతం 12 వేల రూపాయలను పెట్టుబడి సహాయంగా కాంగ్రెస్ పార్టీ అందిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలన రావాలంటే ప్రతి ఒక్కరూ చేతు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంబిగి హనుమండ్లు , మండల మాజీ అధ్యక్షుడు రామ్ రెడ్డి , సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి , వార్డు మెంబర్ బొడ్ల రాజు , నీళ్లబోయిన ప్రవీణ్ , విశ్రాంత ఉపాధ్యాయులు రామా గౌడ్ , మరగల దయానంద్ , మాజీ డిసిసిబి డైరెక్టర్ చింతల సాయి రెడ్డి , వీర్ సంగప్ప దేశాయ్ , రమేష్ దేశాయ్ , ఆయా గ్రామాల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న తోట లక్ష్మీకాంతారావు

యాసంగి సాగుకు నిజాంసాగర్ నీటి విడుదల

నవతెలంగాణ-నిజాంసాగర్

నిజాంసాగర్ ప్రాజెక్ట్ ఆయకట్టు పరిధిలోని డిస్ట్రిబ్యూటర్ కాలువ 1 నుండి 49 వరకు గల ఆయకట్టు రైతులకు యాసంగి పంట సాగుకు గాను ప్రాజెక్ట్ నుండి సాగునీ టిని విడుదల చేస్తున్నట్లు చీఫ్ ఇంజనీర్ టి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగి పంట కాలం ముందుకు జరిపిన నేపథ్యంలో అతి త్వరలో నిజాంసాగర్ ఆయకట్టుకు డిస్ట్రిబ్యూటర్ 1 నుండి డిస్ట్రిబ్యూటర్ 49 వరకు నీటి విడుదల చేయనున్నట్టు ఆయన తెలిపారు. రైతులందరూ నీటిని సద్వినియోగం చేసుకొని నారుమడులు వేసుకోవాలని సూచించారు. పూర్తిస్థాయి యాసంగి పంట నీటి విడుదల షెడ్యూల్ డిసెంబర్ మాసంలో నిర్వహించే సమావేశంలో నిర్ణయించి తెలియజేస్తామని ఆయన తెలిపారు.

హైదరాబాద్ మహాసభకు తరలిన నాయకులు

నవతెలంగాణ-బోధన్/రెంజల్

ఎస్సీ వర్గీకరణ సాధనకై హైదరాబాద్ నగరంలోని పరేడ్ గ్రౌండ్‌లో శనివారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభకు బోధన్, సాలూర మండలాల నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు వాహనాలలో తరలివెళ్లారు. ఈ మహాసభకు ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతుండడంతో ఈ సభ కీలకంగా మారిందని నాయకుల పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణతోనే ఎస్సీ ఉపకులాలకు సామాజిక న్యాయం చేకూరుతుందని నాయకులు అన్నారు. హైదరాబాద్ తరలిన వారిలో సీనియర్ నాయకులు గంధమాల చంద్రయ్య జిల్లా సహాయ కార్యదర్శి బండారి పోశెట్టి, దగ్గుల సాయిలు, కిన్నెర మోహన్, లక్ష్మీ గారి మహేష్, ధర్పల్లి సాయిలు, సాకిన్గారి సాయిలు, గంగాధర్, బండారి శ్రీను మాదిగ, సుభాష్, చంటి, మెరిగే సాయిలు మాదిగ, మనోహర్, పరశురాం, పండరి, విజయ్, కిరణ్, బాలు, దిలీప్, గంగారం, దత్తాత్రి తదితరులున్నారు.



విశ్వరూప మహాసభకు తరలిన నాయకులు

రెంజల్ : ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ చేపట్టిన విశ్వరూప మహాసభకు మండలం కేంద్రం నుంచి అధిక సంఖ్యలో హైదరాబాద్ తరలి వెళ్లారు. ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కోఇన్చార్జ్ భూమయ్య ఆధ్వర్యంలో దండోరా దళం తరలి వెళ్ళింది. తరలి వెళ్లిన వారిలో ఎమ్మార్పీఎస్ తదితరులున్నారు.

ఆలయంలో పూజలు

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమడుగు సురేందర్ దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ముద్దెల్లి పిఏసీఎస్ చైర్మన్ సజ్జనపల్లి సాయిరాం, గ్రామ సర్పంచ్ అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు రమేష్, పెద్ద అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలన



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకులు

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలో ఎల్లారెడ్డి ఎన్నికల పరిశీలకులు జగదీశా శనివారం పోలింగ్ కేంద్రాలను, మండల ఎన్నికల అధికారిని రోజాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తొలగించిన ఓటర్ లిస్ట్ పై వివరణ కోరారు. 80 సంవత్సరాల పైబడి వృద్ధులు, వికలాంగులు, పోలింగ్ రోజువారికి చేసే ఏర్పాట్లపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎస్సై సుధాకర్, వీఆర్వోలు తదితరులు ఉన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు టపాసుల పంపిణీ



చిన్నారులకు టపాసుల పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో పట్వారి గోపి కృష్ణ అధ్యక్షతన తపస్వి నిలయంలోని విద్యార్థులకు దీపావళి పండుగ సందర్భంగా ఉచితంగా టపాకులు, స్వీట్స్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పట్వారి గోపి కృష్ణ మాట్లాడుతూ తమ వంతు సేవలు ఎల్లప్పుడూ విద్యార్థులకు ఉంటాయని ముందుగా ఈ దీపావళి పండగ, మీ జీవితంలో వెలుగులు నింపి ఉన్నత స్థాయిలో నిల్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ చైర్మన్, కార్యదర్శి పట్వారి తులసి, కోశాధికారి లక్ష్మీనారాయణ, సభ్యులు పుష్పకరావు, చౌటి లింబాద్రి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

- బాన్సువాడలో కాంగ్రెస్ గెలుపు ఖాయం : ఏనుగు రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేయడానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్ శ్రీ వెంకటేశ్వర ఆలయంలో దర్శనం చేసుకుని బీర్కూరు శివారులో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ప్రజల కార్యకర్తల కృషితో బాన్సువాడలో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేయాలన్నారు. ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉండే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి అని నాయకులకు, కార్యకర్తలను కోరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎలమంచిలి శ్రీనివాస్ కమలాకర్ రెడ్డి నందు పటేల్, ప్రతాప్ సింగ్, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏనుగు రవీందర్‌రెడ్డి

మద్యం తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు



మద్యం పట్టుకున్న పోలీసులు

నవతెలంగాణ-రామారెడ్డి

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో ఎస్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా.. మోషన్ పూర్ గ్రామానికి చెందిన బొంపల్లి మైసయ్య దుర్గా వైన్స్ లో 33 బీర్లను కొనుగోలు చేసి, అధిక ధరలకు విక్రయించడానికి మోషన్పూర్ తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పోగుల సిద్దిరాములు, బాబయ్య తదితరులు ఉన్నారు.

దీపావళి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

- సీఐ నరహరి

నవతెలంగాణ-కంఠేశ్వర్

గతంలో దీపావళి సందర్భంగా జరిగిన ఘటనలను దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం బాణసం చా తయారుచేయు విక్రయించే దుకాణ దారులు ఎవరైనా అను మతి లేకుండా బాణ సంచా టపాసులను ఇళ్లల్లో, షాపులలో, జన సముదా యాల మధ్య గోడౌన్‌లలో స్టాకు అనుమతి లేకుండా నిల్వ లు చేసిన లేదా లైసెన్సు లేకుండా అనధికార విక్రయాలు జరిపిన, బాణాసంచా విక్రయించే దూకణదారు లు పోలీసు లు సూచించిన నియమనిబంధనలను తప్పని సరిగా పాటించకపోయినా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని నగర సీఐ నరహరి శనివారం తెలిపారు. అంతేకాకుండా స్టోరేజ్ గోడౌన్లు, అమ్మకాలు జరిగే ప్రదేశాలపైన ఇప్పటికే ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు ఆకస్మిక తనిఖీలు చేపట్టామని వివరించారు. పట్టణంలో ఎక్కడైనా అక్రమంగా మందు గుండు సామాగ్రి తయారీ చేసిన, విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే డయల్ 100కి సమాచారం అందించాలని సూచించారు.



ప్రలోభాలు, పంపకాలపై నిఘా

- నిజామాబాద్ కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు తెలిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులతో కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో నోడల్ అధికారులతో శనివారం భేటీ అయ్యారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటివరకు జిల్లాలో పోలీసులు, ఎక్సయిజ్ శాఖల ద్వారా రూ. కోటి 85 వేల విలువ చేసే అక్రమ మద్యం నిల్వలను గుర్తించి సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎఫ్.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ బృందాలు నిరంతరం సోదాలు నిర్వహిస్తూ రూ. 3.82 కోట్ల పైచిలుకు నగదును, రూ. 78 లక్షల విలువ చేసే బంగారం, వెండి, ఇతర వస్తువులను సీజ్ చేశాయని వివరించారు. పట్టుబడిన నగదుకు సంబంధించి ఆధారాలు కలిగి ఉన్న వారికి గ్రీవెన్స్ కమిటీ ద్వారా పరిశీలన జరిపించి నగదును తిరిగి అందజేస్తున్నామని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా ఐడిఓసిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, సి.విజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఫిర్యాదులు అందిన వెంటనే ఎఫ్.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ బృందాలు తక్షణం స్పందించేలా చర్యలు తీసుకున్నామని, వారి వాహనాలకు అధునాతన పీటీజెడ్ కెమెరాలను ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నామని వివరించారు. అలాగే సరిహద్దున గల మహారాష్ట్ర నుండి మద్యం, ఇతర వస్తువులను జిల్లాకు అక్రమంగా తరలించకుండా సరిహద్దు ప్రాంతాల్లో నాలుగు చోట్ల అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, సి.సి కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఈవీఎంల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి చేసి నియోజకవర్గ కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్ రూంలలో భద్రపర్చామని, పోలింగ్ సిబ్బందికి సైతం శిక్షణ తరగతులు నిర్వహించామని, మలివిడత ర్యాండమైజేషన్ ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలలో విధులను కేటాయిస్తామని అన్నారు. 7131 మంది సిబ్బంది పోలింగ్ విధుల్లో పాల్గొననున్నారని తెలిపారు. ఈ నెల 18 న ఈవీఎంల రెండవ విడత ర్యాండమైజేషన్ చేపట్టి ఆ జాబితా ప్రకారంగా పోలింగ్ స్టేషన్లకు కంట్రోల్, బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్లు కేటాయిస్తామని, ఈ.సీ ఆదేశాలకు అనుగుణంగా 25 శాతం సీ.యూ, బీ.యూలు, 40 శాతం వివి.ప్యాట్లు అదనంగా (రిజర్వు) కేటాయించడం జరుగుతుందన్నారు. జిల్లా పరిధిలోని ఆరు నియోజకవర్గాలకు గాను 128 మంది అభ్యర్థులు 230 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారని చెప్పారు. 80 ఏళ్ళు పైబడిన సీనియర్ సిటిజన్స్, నలభై శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యంగా ఓటర్లు జిల్లాలో 41499 మంది ఉండగా, వారిలో 2460 మంది ఇంటి నుండి ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకున్నారని, ఈ మేరకు వారి ఇళ్లకు వెళ్లి ఓటింగ్ నిర్వహించేందుకు ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అత్యవసర సర్వీసులకు చెందిన మరో 56 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు దరఖాస్తులు అందించారని వివరించారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ, ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని, ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని పరిశీలకుల దృష్టికి తెచ్చారు. ఓటర్లను ప్రలోభపర్చే చర్యలను నిరోధించేందుకు వీలుగా జిల్లా సరిహద్దులలో నాలుగు అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు, మరో ఆరు అంతర్ జిల్లా చెక్ పోస్టులు నెలకొల్పి నిరంతరం తనిఖీలు జరిపిస్తున్నామని, ఇవే కాకుండా జిల్లా అంతటా డైనమిక్ చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని వివరించారు. పొరుగున గల మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా పోలీసులతో సమన్వయ సమావేశం నిర్వహించి సరిహద్దు ప్రాంతం నుండి అక్రమ మద్యం, నగదు, ఇతర వస్తువులు రాకుండా కట్టడి చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు నియమిస్తున్నామని, సమస్యాత్మక కేంద్రాల వద్ద ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నామని అన్నారు. 1750 మంది స్థానిక పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉండగా, మరో 1200 మంది అదనపు సిబ్బంది ఎక్కడైనా శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం అయితే తక్షణమే స్పందించేందుకు వీలుగా క్విక్ రియాక్షన్ టీమ్ (క్యూ.ఆర్.టీ), స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించారు. కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూంలు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ తదితర వాటిని పరిశీలించారు. వీరి వెంట అదనపు కలెక్టర్లు పి.యాదిరెడ్డి, చిత్రామిశ్రా, నగర పాలక సంస్థ కమిషనర్ మకరందు, అదనపు డీసీపీ జయరాం తదితరులు ఉన్నారు.